ప్రజాశక్తి
శనివారం 3 డిసెంబర్ 2022
5
పార్వతీపురం మన్యం



5 వరకు పరీక్ష ఫీజు గడువు పెంపు

ప్రజాశక్తి - కలెక్టరేట్

2022-23 వ సంవత్సరానికి సంబంధించి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్) ఫీజు గడువును ఈనెల 5 వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎస్‌విడి రమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జవనరి 5న జరుగనున్న ఈ పరీక్షల కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుని వివిధ కారణాల వల్ల పరీక్ష రుసుం చెల్లించని విద్యార్థులకు చివరి అవకాశంగా స్కూల్ లాగిన్‌లోని ఎస్‌బిఐ కలెక్ట్ ట్యాబ్ ద్వారా ఈనెల 5లోగా పరీక్ష రుసుం చెల్లించవచ్చున్నారు. ఒసి, బిసి విద్యార్థులకు రూ.100 లు, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు రూ.50 పరీక్ష రుసుం చెల్లించాలన్నారు. దరఖాస్తు ఫీజు చెల్లించని విద్యార్థులకు హాల్‌టికెట్లు జారీ చేయబడవని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఏజెన్సీలో పిఒ విస్తృత పర్యటన

అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

పార్వతీపురం ఐటిడిఎ పిఒగా బాధ్యతలు చేపట్టిన విష్ణుచరణ్ మొదటిసారిగా గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలో శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా ఎల్విన్‌పేటలో పాడుబడి ఉన్న గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహ భవనాలను ఆయన పరిశీలించారు. ఇక్కడ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధిత భద్రగిరి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి ప్రణాళికలు తయారు చేశారు. అనంతరం స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు విద్యాబోధన ఏ విధంగా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే కష్టపడి చదవాలని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న ఫార్మేట్ ఎస్సెస్మెంట్-2 పరీక్షలను పరిశీలించారు. నాడు నేడులో నాబార్డ్, ఆర్టికల్ 270 నిధులతో అదనపు భవనాలు నిర్మిస్తున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు

ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న పిఒ విష్ణుచరణ్

పిఒకు తెలిపారు. అనంతరం భద్రగిరి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడ రోగులు పొందుతున్న సేవలు, సౌకర్యాలు గురించి సంబంధిత వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులు సేవలు పొందుతున్న గదులను పరిశీలించారు. ఎల్విన్‌పేట పంచాయతీ సవరకోటపాడు ఉద్యానవన కేంద్రానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హార్టికల్చర్ అభివృద్ధికి చర్యలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో భద్రగిరి ఐటిడిఎ ఇంజనీరింగ్ డిఇ సింహాచలం తదితర అధికారులు ఉన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

13, 14 తేదీల్లో సిఐటియు మహాసభ

ప్రజాశక్తి - కలెక్టరేట్

అనివార్య కారణాలవల్ల పార్వతీపురం మన్యం జిల్లాలో జరగాల్సిన సిఐటియు 10వ జిల్లా మహాసభలు ఈనెల 13,14 తేదీల్లో జరుగుతాయని ఆహ్వాన సంఘం చైర్మన్, ప్రముఖ కవి రచయిత గంట్యాడ గౌరినాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు గొర్లి వెంకటరమణ, వై.మన్మధరావు, ఉపాధ్యక్షులు వి.ఇందిర, టి.రమణారావు, బివి రమణ, ఎన్‌వై నాయుడు, దావాల రమణారావు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

రవాణా ఛార్జీల కోసం తెలుసా?

ప్రజాశక్తి - పాలకొండ/పాలకొండ రూరల్

ధాన్యం తరలించేందుకు ప్రభుత్వం గోనె సంచులు, రవాణాలను చెల్లిస్తుందని మీకు తెలుసా అని కలెక్టర్ నిశాంత్ కుమార్ రైతులను అడిగారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లుల వరకు రైతు రవాణా చేస్తే ఆ ఛార్జీలను ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన తెలిపారు. మండలంలోని తుమరాడలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించిన కలెక్టర్ కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు, తూకం, లోడింగ్, ఆన్ లైన్ నమోదు తదితర అంశాలను పరిశీలించారు. లోడింగ్ చేస్తున్న లారీల వద్దకు వెళ్లి పరిశీలించారు. ఏ ఒక్క రైతు మద్దతు ధర కంటే తక్కువకు ధాన్యం అమ్మరాదని ఆయన పేర్కొన్నారు. మద్దతు ధర కంటే తక్కువకు ఎవరు కోనుగోలు చేయకుండా చూడాలని అధికారులకు సూచించారు. రైతులతో మాట్లాడుతూ గన్ని బ్యాగుకు ప్రభుత్వం రూ.3.39 పైసలు చెల్లిస్తుందని, ఆ విషయం అధికారులు మీకు తెలిపారా అని ఆరా తీశారు. గన్నీ బ్యాగ్‌లు, రవాణా చార్జీలు గురించి అధికారులు ఎప్పటికప్పుడు విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. రైతుల ధాన్యం కొనుగోలు నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన తర్వాత రైస్ మిల్లులకు తరలించడానికి అయ్యే రవాణా చార్జీలు రైతులు భరిస్తే దాన్ని చెల్లిస్తామని ఆయన వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మద్దతు ధరతో పాటు రైతు ఖాతాలో జమ చేస్తామని ఆయన చెప్పారు. పార్వతీపురం డివిజన్‌లో 8 కిలో మీటర్ల వరకు ఒక మెట్రిక్ టన్నుకు రూ.295లు, పాలకొండ డివిజన్‌లో రూ.300 చెల్లించనున్నట్టు తెలిపారు. అలాగే 8 నుంచి 20 కిలో మీటర్ల వరకు ప్రతి అదనపు కిలోమీటరుకు ఒక మెట్రిక్ టన్నుకు రూ.7, 20 నుండి 40 కిలో మీటర్ల వరకు ప్రతి అదనపు కిలోమీటరుకు మెట్రిక్

రైతులను ప్రశ్నించిన కలెక్టర్

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

టన్నుకు 6.50 రూపాయలు, 40 నుండి 80 కిలో మీటర్లు వరకు ప్రతి అదనపు కిలోమీటరుకు మెట్రిక్ టన్నుకు రూ.6, 80 కిలో మీటర్లు పైబడి ప్రతి అదనపు కిలోమీటరుకు మెట్రిక్ టన్నుకు 5.50 రూపాయలు చెల్లిస్తామని తెలిపారు. వ్యవసాయ అధికారులు, సచివాలయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి రైతులకు కొనుగోలు ప్రక్రియపై అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. తొలుత పాలకొండ యూనియన్ బ్యాంకు శాఖను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నూరుల్ కమార్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం. దేవుళ్ల నాయక్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టరు సేవలపై ఆరా

ఫ్యామిలీ డాక్టరు సేవలు అందుతున్నాయా అంటూ ఆరా తీశారు కలెక్టర్ నిశాంత్ కుమార్. మండలంలోని వెలగవాడ ఉప ఆరోగ్య కేంద్రంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని కలెక్టర్ శుక్ర వారం తనిఖీ చేశారు. సావిత్రి, లక్ష్మి, పార్వతి అనే మహిళలతో కలెక్టర్ మాట్లాడి సేవలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి వచ్చి వైద్య సేవలు అందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఫ్యామిలీ డాక్టరు శిబిరంలో 60మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఎక్కువ మందిలో బి.పి, మధుమేహం వంటి సమస్యలు ఉన్నాయని వైద్యులు తెలిపారు. దీర్ఘకాలిక రోగంతో కదలలేని స్థితిలో ఉన్న వారికి ఇంటి వద్దనే వైద్యం అందించుట జరుగుతుందని ఆయన వివరించారు. గ్రామాల్లో అంటు వ్యాధులు, బిపి, మధుమేహం, కేన్సర్ తదితర వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. గ్రామంలోనే అందుతున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామాల్లో పారిశుధ్యం పట్ల గ్రామస్తులు కూడా శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. గర్భిణుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్‌తో పాటు డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ పార్వతి, పిహెచ్‌సి వైద్యులు కమల్ నాథ్, 104 వైద్యులు లక్ష్మీ దేవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు 'ఇదేం కర్మ'

ర్యాలీలో టిడిపి నాయకులు సంధ్యారాణి

ప్రజాశక్తి - సాలూరు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరాచక పాలన చూసి ఇదేం ఖర్మని ప్రజలు బాధపడుతున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జి.సంధ్యారాణి అన్నారు. శుక్రవారం ఆమెతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్పీ భంజ్ దేవ్, ఇతర నాయకులు సంధ్యారాణి నివాసం నుంచి బయలుదేరి ర్యాలీ చేపట్టారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం జంక్షన్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు మితిమీరి పోయాయని చెప్పారు. అధికారపార్టీ నాయకుల భూకబ్జాలు, దోపిడీలపై జనం కోపంతో ఉన్నారని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం వెంకటేశ్వరా డీలక్స్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి పట్టణ అధ్యక్షులు నిమ్మాది తిరుపతి రావు, మండల అధ్యక్షులు ఆముదాల పరమేష్, పాచిపెంట నాయకులు ముఖి సూర్యనారాయణ, యుగంధర్, మక్కువ మండలం నాయకులు జి.వేణుగోపాలరావు, మెంటాడ మండలం నాయకులు సిహెచ్.వెంకటరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పార్వతీపురం రూరల్ : ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం శుక్రవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవి ప్రారంభించారు. అనంతరం మండలంలోని ములగలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 45 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, పన్నులు, ఛార్జీల భారాలు, నిర్బంధాలు, అస్తవ్యస్త పాలన, అనాలోచిత నిర్ణయాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు జి.వెంకటనాయుడు, డి.మోహన్‌రావు, బోను చంద్రమౌళి, గర్భాపు ఉదయభాను, కొల్లి తిరుపతిరావు, కెంగువ ప్రదీప్‌కుమార్, జాగాన

సాలూరులో భారీ ర్యాలీ చేస్తున్న టిడిపి నాయకులు

ధనుంజయ, గొంగాడ రామ్మూర్తి, సిరిపురపు భాస్కరరావు, బడే గౌరీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీతంపేట : మండలంలోని చినబగ్గ, మర్రిపాడు, కీసరజోడులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పాలకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సవరతోట ముఖలింగం, సర్పంచ్-బిడ్డిక నీలయ్య, బిడ్డక చంద్రరావు, సోను, బిడ్డిక సందీప్, రణరంగం రంగనాధం, ఉమా, సవర సోడంగా, ఎద్దు శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, ఎఎంసి మాజీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, సీతంపేట, భామిని, వీరఘట్టం, పాలకొండ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజా కళాశాల విద్యార్థులకు పతకాల పంట

బొబ్బిలి : స్థానిక రాజా కళాశాల విద్యార్థులు గతనెల 29 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్‌లో 3 బంగారు, ఒక సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా వారిని కళాశాల చైర్మన్ ఆర్‌వి సుజయ్‌కృష్ణ రంగారావు, సంయుక్త కార్యదర్శి ఆర్.బదరీ, ప్రిన్సిపాల్ చల్లా వీరేంద్ర కుమార్ అభినందించారు. అథ్లెటిక్స్‌లో బంటు త్రివేణి షాట్‌పుట్, డిస్కస్‌త్రోలో బంగారు పతాకాన్ని గెలుచుకుంది. కె.కృష్ణవేణి 20 కిలోమీటర్ల వాక్‌లో బంగారు పతాకాన్ని సాధించింది. వై.గంగులు 400 మీటర్ల హార్డిల్‌లో సిల్వర్ పతకాన్ని సాధించారు. వీరిని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి.ప్రభాకర రావు, ఫిజికల్ టీచర్ జెఎస్ శ్రీనివాస్ కూడా అభినందించారు.

వయోపరిమితి పెంచాలని ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల నోటిఫికేషన్‌లో వయోపరిమితి ఐదేళ్లు పెంచాలని, పరీక్ష గడువు కాలాన్ని పెంచాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్ వద్ద డివైఎఫ్ఐ అధ్వర్యంలో యువకులు ధర్నా చేశారు. ధర్నానుద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ హరీశ్, ఎన్.రుద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఐ కానిస్టేబుల్ పోస్టుల వయోపరిమితి ఐదేళ్ల పెంచాలని, రాత పరీక్ష సమయం పెంచాలని కోరారు.

కలుషిత ఆహారం తిని 12 మంది విద్యార్థినులకు అస్వస్థత

- ఆస్పత్రిలో చికిత్స.. కోలుకున్న బాలికలు
- పరామర్శించిన డిఎంహెచ్ఒ, ఆర్‌డిఒ, డిసిహెచ్ఎస్

ప్రజాశక్తి -శృంగవరపుకోట

మండలంలోని తాటిపూడి ప్రభుత్వ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో గురువారం రాత్రి విద్యార్థినులు తిన్న ఆహారం కలుషితం కావడంతో 12 మంది కడుపునొప్పి, వాంతులు బారిన పడి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిలో తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్న 10 మంది విద్యార్థినులను చికిత్స నిమిత్తం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రికి కళాశాల సిబ్బంది తరలించారు. ఉదయానికి నలుగురి ఆరోగ్యం కుదుట పడడంతో వెంటనే కళాశాలకు పంపించేశారు. మిగతా ఆరుగురు విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి కూడా కుదుటపడిందని , ఎటువంటి అపాయమూ లేదని సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.వి.సత్యశేఖర్ తెలిపారు. కాలేజీ ఆవరణలో కూడా వైద్య శిబిరం కొనసాగిస్తున్నట్టు కొట్టాం పిహెచ్‌సి వైద్యాధికారి లావణ్య తెలిపారు. ఇదిలావుండగా కళాశాలలో 170 మంది విద్యార్థినులు, అధ్యాపకులు, సిబ్బంది అందరూ ఇదే భోజనాలను చేశారని, వీరిలో కొద్దిమంది మాత్రమే అస్వస్థతకు గురయ్యారని, ఏమై ఉంటుందో అర్థం కావటం లేదని ప్రిన్సిపాల్ శారదాబాయి వ్యాఖ్యానించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను డిఎంహెచ్ఒ ఎస్‌వి

విద్యార్థులను పరామర్శిస్తున్న ఆర్‌డిఒ సూర్యకళ

రమణకుమారి, డిసిహెచ్ఎస్ నాగభూషణరావు, ఆర్‌డిఒ సూర్యకళ, తహశీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పరామర్శించారు. వైద్యాధికారులతో మాట్లాడి విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో కొండరపు నవదేవిక, బంగారు లాజ్ ఓనిజాయ్, పాలు వెంకట జయశ్రీ, అవిత వైష్ణవి ప్రియ, పొలవలస శ్యామలత, బొగ్గ రమ్య ఉన్నారు.

ఓటరు నమోదుకు స్పెషల్ డ్రైవ్

బొబ్బిలి : ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆర్‌డిఒ పి.శేష శైలజ స్పష్టం చేశారు. శుక్రవారం తన ఛాంబర్లో డివిజన్ పరిధిలోని తహశీల్దారులు ఇతర సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా డిసెంబర్ 3 4 తేదీలలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు 18ఏళ్లు నిండిన వారిని తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు చేయడం, ఇంటింటి సర్వే చేసి వివరాలు సేకరించడం, ఆధార్ ను ఓటు కు అనుసంధానం చేయడం చేయాలని ఆర్డీవో ఆదేశించారు. తహశీల్దార్లు రాజారావు, గణపతి రావు, మురళి, రాజేశ్వరరావు రావు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

జయహో బిసి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయనగరం

ఈ నెల 8న విజయవాడలో జరుగనున్న బిసి మహాసభను జయప్రదం చేసేందుకు శుక్రవారం జిల్లా వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ ఆధ్వర్యాన విజయనగరం, పార్వతీపురం జిల్లాల్లోని ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జయహో బిసి మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర గారు, శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి, వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, ఎమ్‌పి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ నిశాంత్‌కుమార్, అధికారులు

క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్

జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయి పర్యవేక్షణ ఎక్కువగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్టమొదటి సారిగా శుక్ర వారం ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాపై సమగ్ర అవగాహనకు క్షేత్ర స్థాయి పర్యవేక్షణ, పర్యటనలు దోహదం చేస్తాయన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ప్రాధాన్యత భవనాలు, గృహ నిర్మాణం, ఆరోగ్యం, స్పందన, ధాన్యం కొనుగోలు వంటి అంశాల పట్ల శ్రద్ధ వహించాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో మాతా,శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. గర్భధారణ జరిగినప్పటి నుంచి అయా మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. తీవ్ర ఆరోగ్య పరిస్థితులు కలిగే అవకాశం ఉండే మహిళల పట్ల మరింత దృష్టి పెట్టాలన్నారు. సికిల్‌సెల్ ఎనీమియా తదితర రోగాల పట్ల సమాజంలో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. మేనరిక వివాహాలు, తదితర అంశాలు ప్రధాన కారణాలుగా ఉన్నాయని, వీటిపై ప్రజలకు అవగాహన కల్పించి జీవన విధానంలో కొన్ని మార్పులు, చేర్పులు చేసుకోవడం వల్ల అటువంటి రుగ్మతలకు దూరంగా ఉండవచ్చని ఆయన చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో చిట్టపూడివలస

- శిథిలమైన అంగన్వాడీ భవనం
- అర్ధాంతరంగా నిలిచిపోయిన జెజెఎం పనులు
- చాలీచాలని తరగతి గదుల్లో విద్యా బోధన
- రాళ్లు తేలిన రహదారితో అవస్థలు

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలంలోని చిట్టపూడివలస సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. మండల కేంద్రానికి కూత వేటలో ఉన్న ఈ గ్రామంలో అభివృద్ధి అభివృద్ధికి ఆమడదూరాన ఉంది. కనీస సౌకర్యాల్లేక ఈ గ్రామస్తులు అనేక అవస్థలు పడుతున్నారు. ఈగ్రామంలో సుమారు 1173 జనాభా నివాసం ఉంటున్నారు. మండలంలోని ఎక్కువ మంది దళితులున్న గ్రామంగా గుర్తించి ప్రధానమంత్రి గ్రామ స్వరాజ పథకం కింద ఎంపికైంది. ఈ గ్రామంలో తాగునీరు, మరుగుదొడ్లు, పింఛన్లు, విద్యుత్తు, తదితరమైన పథకాలు అందించేందుకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు గతంలో అధికారులు వచ్చి సమావేశాలు ఏర్పాటు గ్రామం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీలు ఇచ్చారు. అవి నేటికీ ఇక్కడా అమలు కాకపోవడంతో చిట్టపూడివలస సమస్యలతో దర్శనమిస్తుంది.

శిథిలమైన భవనంలో అంగన్వాడీ కేంద్రం

ఈ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని శిథిలమైన భవనం నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ కేంద్రంలో 42 మంది చిన్నారులు విద్యనభ్యసిస్తున్నారు. ఇప్పటికే భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. భవనం స్లాబ్ అక్కడక్కడ పెచ్చులూడి దర్శనమిస్తుంది. ఈ ఏడాది జనవరి 4న అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లత్కర్ గ్రామ సందర్శలో భాగంగా అంగనన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని గ్రామస్తులు విన్నవించగా అక్కడే ఉన్న ఇన్ఛార్జి హౌసింగ్ ఎఇ బి.మాధవరావుకు భవనానికి సంబంధించి అంచనాలు వేయాలని ఆదేశించారు. ఎటువంటి పనులు చేపట్టకపోవడంతో చిన్నారులు అందులోనే విద్యను కొనసాగిస్తున్నారు. ఎప్పుడు ఎటువంటి ప్రమాద వార్త వినాల్సి వస్తుందని తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

అరకొర తరగతి గదులు

గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు 65మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరంతా ఒకే ఒక గదిలో విద్యను అభ్యసించడంతో ఇటు విద్యార్థులు అటు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదే ఆవరణలో గ్రామస్తుల సహకారంతో తమ పిల్లల కోసం రేకుల షెడ్డు నిర్మించారు. ఒక ఉపాధ్యాయులు పాఠశాల గదిలోనూ మరొక ఉపాధ్యాయుడు రేకులు షెడ్డులోనూ, మరో ఉపాధ్యాయుడ చెట్ల నీడలో విద్యార్థులకు బోధన చేస్తున్నారు. ఇటీవల ఈ పాఠశాలలో నాడు నేడు మనబడి అభివద్ధి పనులు చేపట్టారు .

రాళ్లు తేలిన రోడ్డు

శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం

చిట్టపూడి వలస గ్రామం

అర్ధాంతరంగా నిలిపివేసిన జలజీవన్ మిషన్ పనులు

గ్రామంలో రూ.18 లక్షల అంచనా వ్యయంతో ఇంటింటికీ తాగు నీరందించేందుకు వీలుగా జల జీవన్ మిషన్ ద్వారా పైపులను ఏర్పాటు చేసేందుకు పనులు చేపట్టారు. పూర్తిస్థాయిలో నిధులు మంజూరు కాకపోవడంతో జలజీవన్ మిషన్ పనులు అర్ధాంతరంగా నిలిపివేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ప్రస్తుతం గ్రామంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు నాగావళి వద్దకు వెళ్లి చలమలధార నీరు తోడుకుని దాహాన్ని తీర్చుకుంటున్నారు.

రాలు తేలిన రహదారితో అవస్థలు

చిట్టపూడి వలస నుంచి సిఎస్‌పి రహదారి వరకూ రాలుతేలిపోయాయి. దీంతో ఈ రహదారిపై విద్యార్థులు, గర్భిణీలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానమంత్రి గ్రామ స్వరాజ పథకం కింద రహదారి అభివద్ధి చేస్తామని ఉపన్యాసాలు ఇచ్చినప్పటికీ ఎటువంటి అభివద్ధి పనులు చేపట్టకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి గ్రామ అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సజావుగా ధాన్యం కొనుగోలు : జెసి

అవగాహన కల్పిస్తున్న డిఎస్పి కృష్ణారావు

అతివేగమే ప్రమాదాలకు కారణం

వీరఘట్టం: అతివేగంగా వాహనాలు నడపటం వల్లే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పాలకొండ డిఎస్పి జివి కృష్ణారావు అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన పత్రాలు ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ ఎం.హరికృష్ణ, సిబ్బంది, వాహనచోదకులు ఉన్నారు.

4న ఘంటసాల శత జయంతి ఉత్సవాలు

కలెక్టరేట్ : స్థానిక బెలగాం చర్చి వీధి కమ్యూనిటీ హాల్‌లో ఈనెల4న అమరజీవి ఘంటసాల శత జయంతి ఉత్సవాలు జరగనున్నట్లు నిర్వాహకులు జి.జమ్మురాజు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఎ.జోగారావు, పలువురు ప్రముఖుల సహకారంతో ఘంటసాల గాన సంగీత విభావరి నిర్విరామంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలందరూ అభిమానులు, ఘంటసాల కళాభిమానులు, మరియు సంగీత కళాకారులు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

చట్టాలపై ప్రజలకు అవగాహన

గుమ్మలక్ష్మీపురం : ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలపై గ్రామాల్లో ప్రజలకు మహిళా పోలీసులు అవగాహన కల్పించాలని దిశా సెల్ హెడ్ కానిస్టేబుల్ నరసింగరావు సూచించారు. మండలంలోని ఎల్విన్‌పేట పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీసులతో సమావేశమయ్యారు. బాల్య వివాహాలు, దిశ, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. మూఢనమ్మకాల పట్ల ప్రజలు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి - బలిజిపేట

అధికారుల బృందాలుగా ఏర్పడి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చూడాలని జాయింట్ కలెక్టర్ ఒ.ఆనంద్ సూచించారు. మండలంలోని వెంగాపురం ఆర్‌బికె కేంద్రంలో పనిచేయుచున్న టెక్నికల్ అసిస్టెంట్లు, వివిఎలు ధాన్యం కొనుగోలు నాణ్యత ప్రమాణాలు ఏ విధంగా చేస్తున్నారో శుక్రవారం పరిశీలించారు. అలాగే రైతులతో కొనుగోలు విధానం గురించి చర్చించారు. రైతులు ఈసారి కనీసం మద్దతు ధర పొందడానికి ఆర్‌బికెల ద్వారా ధాన్యం అమ్మకానికి నిర్ణయించుకున్నారు. అయితే ముందుగా రైతులకు వ్యవసాయ సహాయకులు షెడ్యూల్ ఇచ్చి తదుపరి రైతులు నూర్పిడి చేసిన ధాన్యాన్ని టెక్నికల్ అసిస్టెంట్ ద్వారా నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, ఆ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లయితే ఆ ధాన్యాన్ని తూకం వేశాక మిల్లుకు పంపించడానికి సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం శ్రీలక్ష్మి వేణుగోపాల రైస్ మిల్లును తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఆర్‌బికెల ద్వారా జారీ చేయబడిన ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు ఉంటుందని తెలిపారు. ధాన్యం అమ్మకానికి అవసరమైన గోనెసంచులు, రవాణా ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.

సీతానగరం : అంటిపేటలో కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ

ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి

పార్వతీపురం రూరల్ : త్వరలో ప్రారంభమయ్యే ధాన్యం కొనుగోలుకు ఆర్‌బికె సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఎంపిడిఒ అబీబ్‌జావేద్ అన్నారు. మండలంలోని బందలుప్పి, జమదాల, చినబొండపల్లి కొనుగోలు కేంద్రాలను, ఆర్‌బికెలను శుక్రవారం సందర్శించిన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. కొనుగోలుకు సంబంధించి విధివిధానాలను గ్రామాల్లో చాటింపు వేయించాలని, అలాగే సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో ఆయా సచివాలయాల కార్యదర్శులు, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల కల్లాల దగ్గరే ధాన్యం కొనుగోలు

రైతుల కల్లాల దగ్గర ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నట్టు మండల వ్యవసాయ అధికారి ఆర్ రేఖ తెలిపారు. శుక్రవారం ఆర్‌బికె సిబ్బందితో కలిసి ముందుగా తమ శాఖాన్ని పరిశీలించి వెంకంపేట, అడ్డాపుసీల రైతుల నుండి 2,500 బస్తాలు ధాన్యాన్ని సేకరించి మిల్లులకు తరలించినట్లు తెలిపారు. దశలవారీగా మండలంలో అన్ని గ్రామాల్లోనూ కొనుగోలు ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు రాముల రామకృష్ణ, తీళ్ల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేపట్టాలి

గుమ్మలక్ష్మీపురం : జిసిసి సిబ్బందితో కలిసి మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు చేపట్టాలని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ జగదీష్‌కుమార్ సూచించారు. మండలంలోని ఇరిడి, కుక్కిడి రైతు భరోసా కేంద్రాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశమయ్యారు. మండలానికి గన్ని బ్యాగులు 3000 వచ్చాయని తెలిపారు. ధాన్యం తూచే యంత్రాలు వచ్చాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేయవలసిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు.

బలిజిపేట : వెంగాపురంలో ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న జెసి ఆనంద్

కల్లాల్లో ధాన్యం పరిశీలన

సీతానగరం : మండలంలోని కాశీపేట, అంటిపేట గ్రామాల్లో కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని ఎంపిడిఒ బి.కృష్ణమహేష్ రెడ్డి, ఎఒ ఎస్.అవినాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ ధాన్యాన్ని తేమశాతం బట్టి కొనుగోలు చేసి వెంటనే ఆయా మిల్లులకు తరలిస్తామన్నారు. రైతులు ముందుగా ఆర్‌బికెలో గల వ్యవసాయ సిబ్బందిని కలిసి తమ ధాన్యం అమ్మకానికి సిద్ధంగా ఉన్నట్లు తెలపాలన్నారు.

సాలూరు: రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి అనూరాధ పండా చెప్పారు. శుక్రవారం ఆమె మండలంలోని కరాసువలస, మామిడిపల్లి గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులకు ధాన్యం కొనుగోలు నిబంధనల గురించి వివరించారు. నిర్దేశించిన పరిమితికి లోబడి తేమశాతం ఉన్న ధాన్యం కొనుగోలుకు అనుమతి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

వీరఘట్టం : ఆర్‌బికెల ద్వారా ధాన్యం కొనుగోలుపై దృష్టి పెట్టాలని తహశీల్దార్ జల్లెపల్లి మాధవి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మండలంలోని నడుకూరులో ఆర్‌బికెను పరిశీలించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ధాన్యం కొనుగోలు పైన రైతులకు అవగాహన కల్పించడంతో పాటు వారి నుంచి ధాన్యం సేకరించి కొనుగోలు చేయాలన్నారు. అనంతరం ధాన్యం పరిశీలించిన పనిముట్లను పరిశీలించారు.



గ్రామస్తులకు కరపత్రాలు అందజేస్తున్న డిప్యూటీ సిఎం రాజన్నదొర

పాంచాలిలో గడప గడపకు ...

ప్రాచిపెంట : మండలంలోని పాంచాలిలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం పి.రాజన్నదొర గడప గడపకు తిరిగి వారి సమస్యలను విని సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పి.వీరంనాయుడు, డోల బాబ్జీ, గొట్టాపు ముత్యాలునాయుడు, టి.గౌరీశ్వరరావు, పెద్దిబాబు, నారాయణరావు, పలువురు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఎంపిడిఒ లక్ష్మీకాంత్, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

పలుచోట్ల సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - బలిజిపేట

మండలంలోని చిలకలపల్లిలో ఇందిరా కాలనీలో గల చర్చిలో శుక్రవారం సెమి క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్వతీపురం ఎమ్మెల్యే అలజింగి జోగారావు కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అందరితో కలిసి క్రిస్మస్ సంబరాల్లో భాగంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక జెడ్పీటీసీ సభ్యులు అలజంగి రవికుమార్, చర్చి పెద్దలు, పాస్టర్లు, సేవకులు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న యూనియన్ బ్యాంక్ జిఎం శివవరప్రసాద్

బ్యాంకు పథకాలపై అవగాహన

సీతంపేట : ప్రభుత్వం బ్యాంకు కలిపిస్తున్న రుణాలు స్కీములు ప్రజలకు అవగాహన కల్పించాలని యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ కెఎస్‌డి శివ వరప్రసాద్ అన్నారు. స్థానిక యూనియన్ బ్యాంకులో జన జాతీయ గౌరవ్ దేవాస్ ట్రైబుల్ ఫ్రైడే సందర్భంగా వారోత్సవాల్లో భాగంగా సమావేశం నిర్వహించారు. బ్యాంక్ ఖాతాదారులకు మనం ఇస్తున్న స్కీములపై తెలియజేయాలన్నారు. బంగారంపై వడ్డీ తక్కువ రుణంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఎం మహేష్, మేనేజర్ మధుబాబు, క్యాషియర్ లక్ష్మీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ చేస్తున్న మహిళలు

మహిళలపై హింసను అరికట్టాలి

సీతానగరం : మహిళలపై హింసను అరికట్టాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ గాయత్రి కాలేజ్ నుంచి బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదో జిల్లా నాయకులు వి.రామలక్ష్మి మాట్లాడుతూ మహిళలు అనేక రకంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మహిళా చట్టాలు ఇన్ని తెచ్చినా హింస రోజురోజుకూ పెరిగిపోతుందన్నారు. కఠినమైన చట్టాలు తెచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు జ్యోతి, శైలజ, సునీత, మేరీ, జయలక్ష్మి, వివిధ గ్రామాల చెందిన ఐద్వా నాయకులు పాల్గొన్నారు.

అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా ; డ్రైవర్‌కు గాయాలు

కొమరాడ : ఇసుక ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలో బంగారంపేట సమీపాన ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయలైన డ్రైవర్ బడే నరసింహారావుగా స్థానికులు గుర్తించారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ నరసింగరావుకు తీవ్ర గాయాలు కావడంతో పార్వతీపురం జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేసినట్లు సమాచారం.

సత్తాచాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

భామిని : పార్వతీపురంలో జరిగిన సిఎం కప్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి, జోనల్ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ ఆర్.శివకుమార్, పిడి శివరాంప్రసాద్ ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

జోనల్ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

పార్కును వినియోగించుకోండి

ఎమ్మెల్యే జోగారావు

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

పట్టణంలోని బెలగాంలో గల డాక్టర్ సన్యాసిరాజు పార్క్‌ను మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడు ఇటీవలే సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్కులో కొత్తగా ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలను, నడక మార్గాలను మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్,కమిషనర్, కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోకుండా నిరాదరణ గురై పట్టణ ప్రాంత ప్రజలకు ఒక మంచి ఉద్యానవనాన్ని అందించలేని పరిస్థితులలో ఉన్న పార్క్‌ను ఆధునీకరించి ఆహ్లాదకరమైన వాతావరణం సమకూర్చి, అధునూతన వ్యాయామ పరికరాలను, వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేసి పట్టణ ప్రాంత అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడాన్ని అభినందించారు. అహ్లాదకరమైన వాతావరణంతో కూడిన ఉద్యానవనాన్ని సద్వినియోగం చేసుకొని, వ్యాయామ పరికరాలను, నటక మార్గాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం దగ్గరలోనే చెత్త వికేంద్రీకరణ కేంద్రంలో వేస్ట్ మెటీరియల్ నుంచి సంపద సృష్టించే విధానాన్ని కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. పట్టణం ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు పట్టణ ప్రజలంతా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్‌ఛైర్మన్ ఇండుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, కౌన్సిలర్లు ఎన్.సుధీర్ కుమార్,కమిషనర్ రామప్పల నాయుడు, స్టేట్ డైరెక్టర్ మెహర్ ప్రసాద్, ఎఇ ఆనంద్, వైసిపి సీనియర్ నాయకులు బి.ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పార్కుల క్రీడా పరికరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

విద్యార్థులకు ఓటు నమోదుపై అవగాహన కల్పిస్తున్న పిఒ నవ్య

అర్హులంతా ఓటు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - సీతంపేట

18 ఏళ్లు నిండిన యువత అంతా తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని ఐటిడిఎ పిఒ బి.నవ్య అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంపై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ ఈనెల 3,4 తేదీల్లో ప్రతి కళాశాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామని, కాబట్టి 01-01-2023 నాటికి 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటు నమోదుకు ఫారం-6ను పూర్తి చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫారం-6 దరఖాస్తుతో పాటు పదో తరగతి ఉత్తీర్ణత ధ్రువపత్రం, ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజ్ ఫొటో జత చేయాలని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.నరసింహమూర్తి, ఎంపిడిఒ కె.గీతాంజలి, డిప్యూటీ తహసీల్దార్ కుమారి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జీవనజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి -సీతానగరం

ఓటు నమోదుపై స్థానిక ప్రభుత్వ జూనియర్‌కాలేజీ విద్యార్థులకు తహశీల్దార్ ఎన్‌వి రమణ శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన విద్యార్థిని, విద్యార్థులకు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.రేణుక, ఎన్ఎస్ఎస్ పిఒ టి.రవికుమార్, దాసర రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

కోట దుర్గమ్మకు హారం బహూకరణ

కురుపాం : స్థానిక రావాడ జంక్షన్‌లో గల కోటదుర్గ అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా కురుపాంకు చెందిన న్యాయవాది బరాటం చంద్రమౌళి దంపతులు వెండి కాసుల హారం అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు వారిని అభినందించారు.

టీకాల ప్రగతి పరిశీలన

ప్రజాశక్తి -పార్వతీపురం రూరల్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమాల ప్రగతిని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) టి.జగన్మోహనరావు పరిశీలించారు. శుక్రవారం మండలంలోని వెంకంపేట, చిన్నబొండపల్లి, ఎంఆర్ నగరం తో పాటు కొమరాడ మండలం విక్రంపురం, సివిని సందర్శించి చిన్నపిల్లల టీకాల నిర్వహణ రికార్డులను పరిశీలించారు. ఇంతవరకు వేసే టీకాలన్నింటినీ తారీఖుల వారీగా రికార్డుల్లో నమోదు నివేదికలను తనిఖీ చేశారు. అలాగే సంబంధిత ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో ఆన్లైన్ పూర్తి స్థాయిలో చేసినదీ, లేనిదీ పరిశీలించి పెండింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా పిహెచ్‌సిల వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వెంకంపేటలో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం

మండలంలోని వెంకంపేటలో శుక్రవారం బందలుప్పి పిహెచ్‌సి వైద్యాధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంచానికే పరిమితమైన వారికి ఇంటికి వెళ్లి వైద్య సేవలందించారు. అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి వారి ఆరోగ్యం వివరాలు సేకరించారు. గ్రామస్తులు వైద్య సేవలు వినియెగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తీల్ల కృష్ణారావు పాల్గొన్నారు.

టీకాల నమోదును పరిశీలిస్తున్న డిఐఒ జగన్మోహనరావు

రైతు ఖాతాలోనే గోనె సంచులు, రవాణా, హమాలీ ఖర్చులు

ప్రజాశక్తి - పాచిపెంట

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తమ సొంత వాహనాలను, బస్తాలలో తీసుకువచ్చిన రైతుల ఖాతాలలోనే ఆయా ఖర్చులు జమ అవుతాయని మండల వ్యవసాయాధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలోని మోసూరులో గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశం ఎంపిటిసి సభ్యులు కొల్లి కొత్తయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ రైతులు నూర్పులు, కోతలు సమాచారాన్ని ఆర్‌బికెలకు తెలిపాలని, కొనుగోలుకు సిద్ధంగా ఉన్న ధాన్యపు రాశులను కల్లాల వద్దకే సాంకేతిక నిపుణులు వచ్చి నమూనాలను సేకరిస్తారని అన్నారు. ఎంపిటిసి సభ్యులు కొత్తయ్య మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని బాగా శుభ్రపరచాలని తేమశాతం 17 కంటే తక్కువ ఉండేటట్లుగా చూసుకోవాలని, ఆర్‌బికెలో ఉన్న కొనుగోలు కేంద్రం సిబ్బంది అంతా రైతుల్లో ధాన్యపు కొనుగోళ్ల గురించి అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో విఎఎ బాలకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న సిఐ సత్యనారాయణ

చెక్‌పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీలు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మండలంలోని ఎల్విన్‌పేట చెక్‌పోస్ట్ వద్ద శుక్రవారం రాత్రి సిఐ సత్యనారాయణ వాహన తనిఖీలు చేపట్టారు. ఆంధ్రా నుంచి ఒడిశాకు వెళ్లే ద్విచక్ర వాహనదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాహనాల అనుమతి పత్రాలు పరిశీలించారు. ప్రతి వాహనదారుడు లైసెన్స్, అనుమతి పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ షణ్ముఖరావు ఉన్నారు.

బైకుల దొంగ అరెస్టు

ప్రజాశక్తి - సీతానగరం

బైకుల దొంగతనం చేసిన నేరస్తుడ్ని అరెస్టు చేసినట్లు ఎఎస్‌పి ఓ.దిలీప్‌కిరణ్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ మరిపి గోవిందరావు అనే పాత నేరస్తుడు బైక్ నేరాలకు పాల్పడేవాడు. అలాగే నాలుగు బంగారం చోరీ కేసులు ఆయనపై ఉన్నాయి. ఈయన గతంలో వెల్డింగ్ పనులు చేసుకుని చెడు వ్యసనాలకు బానిసై అక్రమ సంపాదన కోసం బైకులు దొంగతనాలకు పాల్పడ్డాడు. బొబ్బిలిలో నాలుగు, రాజాంలో రెండు, బాడంగి, ఎల్విన్‌పేట, పెదమానాపురం, సీతానగరంలో ఒక్కొక్కటి చొప్పున బైకులను దొంతనం చేశాడు. స్థానిక పోలీసులు వలపన్ని అతడ్ని పట్టుకున్నారు. దొంగతనం చేసిన బైకులను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు ఎఎస్‌పి తెలిపారు. విలేకరుల సమావేశంలో సాలూరు సిఐ కె.శ్రీనివాసరావు, స్థానిక ఎస్ఐ కె.నీలకంటం, పోలీసు సిబ్బంది ఉన్నారు.

దొంగను పట్టుకున్న పోలీసులతో ఎఎస్‌పి దిలీప్‌కిరణ్

అభ్యర్థులకు నియామక పత్రం అందజేస్తున్న ఐటిడిఎ పిఒ నవ్య

నియామక పత్రాలు అందజేత

సీతంపేట : విభిన్న ప్రతిభావంతుల కోటాలో ఆఫీస్ సబార్డినేట్, కుక్, కమాటి ఉద్యోగాలకు ఎంపికైన ముగ్గురు అభ్యర్థులకు ఐటిడిఎ పిఒ బి.నవ్య శుక్రవారం నియామక పత్రాలను అందజేశారు.కలెక్టర్ నియామక ఉత్తర్వులను అనుసరించి ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ స్థానాలు కేటాయించారు. కుండంగి మజ్జయ్య (ఆఫీస్ సబార్డినేట్)- చిన్నబగ్గ ఆశ్రమ పాఠశాలలోనూ, పాలక ప్రభాకరరావు (కమాటి) - మల్లి ఆశ్రమ పాఠశాలలోనూ, సవర పాపారావు (కుక్) - దోనుబాయి ఆశ్రమ పాఠశాలలో పోస్టింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో డిడి సెక్షన్ సూపరింటెంట్ దేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబన సాధించాలి

విజయనగరంటౌన్ : మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ఎదగాలని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. శుక్రవారం పువ్వాడ స్కూల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన భారతి బొటిక్యు గార్మెంట్ షోరూంను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల మనోభావాలకు అనుగుణంగా సరికొత్త డిజైన్లతో, నాణ్యమైన వస్త్రాలను, అందుబాటు ధరలో మహిళలకు అందించాలన్నారు.

మహిళ ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలం నడుకూరు గ్రామానికి చెందిన గురుబిల్లి సుజాతను శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ ఎం హరికృష్ణ తెలిపారు. తన భార్య, పిల్లలు అదృశ్యమైనట్లు గురుబిల్లి శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేయగా విజయనగరం జిల్లా రాజాం గ్రామంలో పట్టుపడ్డంతో పాలకొండ డిఎస్‌పి జివి కృష్ణారావు సుజాతకు కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

నీలకంఠాపురంలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - కురుపాం

:నీలకంఠాపురం పంచాయతీలో సర్పంచ్ ఎ.మన్మధరావు శుక్రవారం డ్రైడే సందర్భంగా పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా పారిశుధ్య పనులు ప్రతి శుక్రవారం చేపడుతున్నామన్నారు. ఏ గ్రామంలోనైనా ప్రజలు మౌలిక వసతులపై ఇబ్బందులు పడితే వెంటనే తనను సంప్రదించాలని అన్నారు. అలా అయితే సమస్యను వెంటనే పరిష్కరిస్తానని పంచాయతీని, అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.

పారిశుధ్య పనులు చేయిస్తున్న సర్పంచ్ మన్మధరావు

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా సబ్‌ట్రెజరీ డిడి గణేష్

పింఛనుదారులకు ఫేషియల్ యాప్

ప్రజాశక్తి - సాలూరు

జనవరిలో లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాల్సిన పింఛనుదారుల కోసం ఫేషియల్ యాప్ రూపొందించినట్లు ఉమ్మడి జిల్లా సబ్ ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ ఎస్ఆర్ కె గణేష్ చెప్పారు. శుక్రవారం ఆయన స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సబ్ ట్రెజరీల్లో సిబ్బంది కొరత ఎక్కువగా ఉందని చెప్పారు. అందుబాటులో ఉన్న సిబ్బందితో కార్యకలాపాలకు ఆటంకం లేకుండా చూస్తున్నామని చెప్పారు. జిల్లాల విభజన నేపథ్యంలో తలెత్తిన ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. జనవరిలో పింఛను దారులు తమ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాల్సిన అవసరం వుందని చెప్పారు. ఇకపై వారు ఫేషియల్ యాప్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించవచ్చునని తెలిపారు. వేలిముద్రలు వేయడానికి బదులుగా ఫేషియల్ యాప్ రూపొందించినట్లు ఆయన గణేష్ చెప్పారు. ఆయన వెంట సబ్ ట్రెజరీ అధికారి వైకె నాయుడు వున్నారు.